క్లుప్తంగా

కాలినడకన ఇంద్రకీలాద్రికి..



కృష్ణదేవిపేట నుంచి ఇంద్రకీలాద్రికి కాలినడకన పయన మైన భవాని భక్తులు

రాజవొమ్మంగి : భవానీ మాలలు ధరించిన పదిమంది భక్తులు కాలినడకన ఇంద్రకీలాద్రికి పయనమయ్యారు. అనకాపల్లి జిల్లా పాత కృష్ణ దేవిపేట పరిసర ప్రాంతాల నుంచి బయలు దేరిన భవానీలు సోమవారం రాజవొమ్మంగి చేరుకున్నారు. వారం రోజుల్లో విజయవాడ కనకదుర్గమ్మ గుడికి చేరుకుంటామని గురు భవానీ చిరంజీవి తెలిపారు. ఈ పాదయాత్రలో భక్తులు నాగేశ్వరరావు, సతీష్, శ్రీను, మోహన్, వీరబాబు, కృష్ణ, భార్గవ్, దివాణం, నంద తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణమ్మ నియామకంపై హర్షం



గంగవరం : బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా గంగవరం గ్రామానికి చెందిన కె.వి.వి.సత్యనారాయణమ్మను నియమించారు. రాష్ట్ర పార్టీ నుంచి ఆదేశాలు అందినట్టు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు బుల్లికొండలు, వెంకటేశ్వర్లు, సూర్యచంద్రరావు, రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్ఐగా రామకృష్ణ



గంగవరం: గంగవరం ఎస్ఐగా బి.రామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ బి.చినబాబు కాకినాడ జిల్లాకు బదిలీ అయ్యారు. కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న బి.రామకృష్ణను ఇక్కడ ఎస్ఐగా నియమించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు తగిన సేవలందిస్తామన్నారు.


వైభవంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

రాజవొమ్మంగి: మండలంలోని శరభవరం గ్రామంలోని షిర్డీసాయిబాబా మందిర వార్షికోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ చైర్మన్ జి.శ్రీనివాస్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. బాబాను పల్లకిలో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


ఘనంగా గణేష్ నిమజ్జనం



గణనాథుని విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

సాక్షి, పాడేరు: పట్టణంలోని సుండ్రుపుట్టులో నెల రోజులుగా పూజలందుకున్న గణనాథుని విగ్రహాన్ని సోమవారం ఘనంగా ఊరేగించారు. యువత డ్యాన్సులతో సందడి చేశారు. అనంతరం వినాయక విగ్రహాన్ని సమీపంలో గెడ్డలో నిమజ్జనం చేశారు.

బొర్రా గుహలకు విద్యార్థుల తాకిడి



ఎర్ర టోపీలతో విద్యార్థులు

అనంతగిరి: ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రాగుహలను తిలకించేందుకు అన్నమయ్య జిల్లా మూలకలచెరువు మండలం మూలకాలచెరువు గ్రామానికి చెందిన ప్రైవేటు పాఠశాల విద్యార్థులు తరలివచ్చారు. సుమారు 250 మంది విద్యార్థులు ఎర్రటోపీలు ధరించి, వరుసలో గుహలను సందర్శించారు.దీంతో బొర్రా ప్రాంగణమంతా ఎర్రదనంతో నిండిపోయింది.

నిరుపేదల సంజీవని ఆరోగ్య సురక్ష



గడుతూరులో ఆరోగ్య సురక్ష కిట్‌లను అందజేస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



కురిడిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ



భీమవరంలో అవగాహన ర్యాలీలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గ్రామస్తులు



కొత్తపాలెంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య

జి.మాడుగుల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోంది. గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు స్థానికులు తరలివచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని గడుతూరు గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగననన్న ఆరోగ్య సురక్ష (జేఏఎస్) కార్యక్రమంతో అందరికీ ఆరోగ్య లభిస్తుందన్నారు. నిరుపేదల సంజీవని ఆరోగ్య సురక్షగా అభివర్ణించారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ కె.పద్మ, తహసీల్దార్ కె.అప్పలస్వామి, సర్పంచ్‌లు, అప్పలమ్మ, హనుమంతరావు, మాజీ ఎంపీపీ వెంకటగంగరాజు, డాక్టర్ సాందొర, సచివాలయ మండల కన్వీనర్ కళ్యాణం, నాయకులు చంద్రపతి, మత్స్యకొండబాబు,మూర్తి, వెంకునాయుడు, లక్ష్మినాయుడు తదితరలు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని కురిడిలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 315 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు , సర్పంచ్ లచ్చన్న, నాయకులు మహదేవ్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని భీమవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్‌లు రమేష్, పోతురాజు, అశోక్, ఎంఈవో త్రినాథరావు, నాయకులు చిన్నారావు, మాజీ జెడ్పీటీసీ కాసులమ్మ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలోని కొత్తపాలెంలో జేఏఎస్ శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య ప్రారంభించారు. తహసీల్దార్ లచ్చపాత్రుడు, సర్పంచ్ సోమరత్నం,ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, నాయకుడు బెన్నిబాబు, ఐసీడీఎస్ సీడీపీవో రమణి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: శరభన్నపాలెంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 254 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ బడుగు రమేష్, సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీడీవో లాలం సీతయ్య, ఎంపీటీసీ లోకుల సోమాగాంధీ, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ,కంఠారం ఉప సర్పంచ్ వనంబాబు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని చిదుమూరులో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 395 మందికి వైద్య పరీక్షలు చేశారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పుల్లయ్య, ఎంపీపీ సవలం అమల, సర్పంచ్ అరుణకుమారి, సచివాలయ మండల కన్వీనర్ కృష్ణ, ఆర్ఐ దేవయ్య, డాక్టర్లు విశ్వచైతన్య, ఉదయ్‌కుమార్, సీతారామయ్య, రామయ్య, రామారావు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని దేవరమడుగులు గ్రామంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 319 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వి.సుబ్బలక్ష్మి సర్పంచ్ సూకరాజు, వైద్యాధికారులు నరేంద్ర, దినేష్, తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు, ఈఓపీఆర్‌డీ డి.శివకుమార్, ప్రత్యేక వైద్యాధికారులు జీవన్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 321 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైద్యాధికారులు లిఖిత, యామిని ప్రియదర్శిని, డాక్టర్ రహీమా, సర్పంచ్ గొల్లపూడి రమణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, సొసైటీ చైర్‌పర్సన్ రామకృష్ణ, సర్పంచ్‌లు మురళీకృష్ణ, నాగేశ్వరరావు, ఎంపీటీసీలు గంగదుర్గ, చంద్రరాణి, కో–ఆప్షన్ మెంబర్ కామేష్, నాయకులు వెంకటేష్‌రాజు, కుశరాజు, జాన్‌బాబు, ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు, సీడీపీవో దేవమణి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్, కార్యదర్శి మల్లేశ్వర్రావు, 104 వాహనం డీఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొయ్యూరులో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్



చింతూరులో పౌష్టికాహార కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



దేవరమడుగులులో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు



రాజవొమ్మంగిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నేడు ఎమ్మెల్యే పర్యటన

జి.మాడుగుల: మండలంలో పెదలోచలి పంచాయతీ బొడ్డపుట్టు గ్రామానికి 3కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఉదయం 10.30 గంటలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రారంభిస్తారని మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.మత్స్యకొండంనాయుడు తెలిపారు. జగనన్న చేపట్టిన వై నాట్175అనే కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. ఏపీ ట్రైకార్ చైర్మన్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, కన్వీనర్లు, గృహ సారథులు, ఉప సర్పంచ్‌లు హాజరుకావాలని ఆయన కోరారు.

గ్రామాల్లో ఉపాధి పనులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మురళీ

దేవీపట్నం: ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో విస్తృతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంపీపీ కుంజం మురళీ అన్నారు. ఇరుకూరుపేటలో ఎంపీడీవో రత్నకుమారి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సామాజిక ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5.81లక్షలతో చేపట్టిన చెరువులు, పూడికతీత, పంట కాలువల పూడికతీత పనులకు సంబంధించి సామాజిక తనిఖీ జరిగింది. ఈ మేరకు ఆడిట్ నివేదికను వివరించారు. గిరిజన సంక్షేమశాఖ ఖర్చు రూ. 99,63,719, పీఆర్ శాఖ రూ.44,72,199 వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మస్తార్‌ల్లో కొట్టివేతలు ఉండడంతో రూ. 2900 జరిమానా విధించారు. వైస్ ఎంపీపీ గారపాటి మురళీ, కృష్ణ, లక్ష్మణ్, సత్తిబాబు, కన్నయ్య, బాబ్జి, ఏపీడీ రాంబాబు, చినబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వీధిదీపాల ఏర్పాటు



విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడీ బల్బులు అమర్చుతున్న సిబ్బంది

రాజవొమ్మంగి: మండలంలోని గడుఓకుర్తి పంచాయతీకు చెందిన గొబ్బిలమడుగు, బోనంగిపాలెం, బూసులపాలెం గ్రామాలకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు సర్పంచ్ సరివిరెల చంద్రుడు తన వంతు కృషి చేశారు. గ్రామాల్లో విద్యుత్ సదుపాయం కోసం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు సర్పంచ్ తమ వంతు లక్ష రూపాయలతో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేశారు ఎమ్మెల్సీ, ఎమ్మెలేలు తమ వంతు సహాయ సహకారాలు అందజేసారని చంద్రుడు తెలిపారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు గంపరాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష

పెదబయలు: మండలంలోని గంపరాయి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందని ఎంపీడీవో ఎల్.పూర్ణయ్య తెలిపారు.

కార్యక్రమానికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హాజరవుతారన్నారు. పంచాయతీవాసులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దేవాంగుల సంక్షేమానికి కృషి



రామకృష్ణను సన్మానిస్తున్న దేవాంగ సంఘం నాయకులు

రంపచోడవరం: రాజమహేంద్రవరం ఉమారామ లింగేశ్వర కల్యాణ మండపంలో సోమవారం ఏపీ దేవాంగ సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. కార్యక్రమంలో రంపచోడవరంకు చెందిన రాష్ట్ర దేవాంగ మీడియా విభాగ ఉపాధ్యక్షుడు వై.వి.రామకృష్ణను ఘనంగా సన్మానించారు. సంఘం కోసం అంకిత భావంతో పనిచేసినందుకు దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అభినందించారు.

గ్రామాల్లో రోడ్డు పనులకు శంకుస్థాపన



అనంతగిరిలో పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు



ఇందుకూరులో పనుల శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ మురళీ, నేతలు

అనంతగిరి: మండలంలోని అనంతగిరి, ఎగువశోభ పంచాయతీల్లో పెద్దూరు నుంచి మాలింగవలస వరకు రూ.39 లక్షలతో తారురోడ్డు నిర్మాణం, హెక్కాగుడ నుంచి లక్ష్మిపురం వరకు రూ.24లక్షలతో మెటల్‌రోడ్డు పనులకు ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంతో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయన్నారు. గతంలో రోడ్డు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చొరవతో రోడ్ల పనులు ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. సర్పంచ్‌లు రూతు, సింహాద్రి, ఎంపీడీవో శ్రీహర్షిత్, కో–ఆప్షన్ సభ్యుడు మదీనా, ఇంజినీరింగ్ అసిస్టెంట్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరులో గడప గడపకు కార్యక్రమం ద్వారా మంజూరైన రూ. 20లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు ఎంపీపీ కుంజం మురళీ సోమవారం శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కారం కృష్ణ, కందుల బాబ్జి, గారపాటి మురళీ, బండారు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే దేశభక్తి



నాదేశం -నా మట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాళ్లు తదితరులు

అరకులోయటౌన్: స్థానిక డిగ్రీ కళాశాలలో విశాఖపట్నం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నా దేశం– నా మట్టి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సీహెచ్.రామకృష్ణ మాట్లాడారు. ప్రధాని మోదీ తలపెట్టిన ఈ కార్యక్రమంలో మనందరం భాగస్వాములుగా ఉండడం ఆనందదాయకమన్నారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తి అలవర్చుకోవాలన్నారు. పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ యువత ఉన్నతులుగా ఎదిగి దేశ ఖ్యాతిని మరింత పెంచాలన్నారు. ఎన్‌వైకె అధికారి జి.మహేశ్వరరావు మాట్లాడుతూ యువత ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి తదితరులు నా దేశం– నా మట్టి కార్యక్రమం యొక్క విశిష్టతను తెలియజేశారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. వైస్ ప్రిన్స్‌పాల్ కె.పుష్పరాజ్, పట్నాసి చలపతిరావు, సిబ్బంది కొండబాబు, లీలాప్రసాద్, వలంటీర్ గణేష్, ఉప సర్పంచ్ చందూ నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో గ్రామాలు



రంగసింగపాడులో గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, చిత్రంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు



నెల్లిపూడిలో స్థానికులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

హుకుంపేట: సీఎం జగనన్న పాలనలోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని మెరకచింత పంచాయతీ కేంద్రంతో పాటు పనసపుట్టు, కరకపుట్టు, డి.గసరపల్లి, వై.గసరపల్లి, రంగసింగిపాడు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో 215 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 33 పంచాయతీల్లో 78 రోజులు నిర్వహించిన గడప గడపకు కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు వేడుకలు జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాల్గుణ వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మన్యంలోని శివారు గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేసిందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నాయకులంతా సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఒంటుబు శామ్యేల్, జిల్లా కల్చరల్ విభాగ అధ్యక్షుడు దిలీప్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పి.సింహాచలం, మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, జేసీయస్ మండల ఇన్‌చార్జి కే.రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొండలరావు, సర్పంచ్‌లు పద్మకుమారి, బొంజుబాబు, ఈశ్వరమ్మ, వెంకటపూర్ణిమ, సాంభ, ఎంపీటీసీలు నైని రజని, మీనా, నాగరాజు, నాయకులు సింహాచలం, వెంకటరావు, భూషణ్, కోటిబాబు, మహేష్, అనిల్, రమేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమం, సంతోషం...

గంగవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రతి గడపలోనూ ఆనందం, సంతోషం వ్యక్తమవుతోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి , ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. మండలంలోని నెల్లిపూడి గ్రామంలో సోమవారం నిర్వహించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. గ్రామస్తులు వారికి పూలమాలలు వేసి, హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. వారు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును, లబ్ధి పొందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెల్లిపూడి సచివాలయం పరిధిలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించారు. తొలిత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు అనంతబాబు ఎంపీపీ అల్లాల కష్టారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవీ రత్నం, సర్పంచ్ పాతర రమణమ్మ , ఎంపీటీసీ సభ్యురాలు కనకలక్ష్మి, వైస్ ఎంపీపీ కె.గంగాదేవి, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు కె.ఎస్.ప్రభాకర్, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఏసు, మొల్లేరు సొసైటీ చైర్మన్ తిరుపతిరావు, డైరెక్టర్లు సిద్ధార్థ , ప్రసాద్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ అప్పలరాజు, మండల ఇన్‌చార్జి సీహెచ్.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు



బాలత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు



దుర్గాదేవికి పూజలు చేస్తున్న భక్తులు

పెదబయలు/చింతపల్లి రూరల్/గంగవరం/రాజవొమ్మంగి: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. ఈ సందర్భంగా దుర్గమ్మకు ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు జరిపారు. బాలా త్రిపురదేవీ, గాయత్రీ దేవీ అవతారంలో అమ్మవారిని అలంకరించారు. భవానీ మాలధారులు దుర్గాదేవికి ప్రత్యేక హోమా లు నిర్వహించారు. దుర్గమ్మ నామ స్మరణతో గ్రామాలు మార్మోగాయి. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



గాయత్రీ దేవి అలంకరణలో దుర్గా దేవి

రావికమతం: మర్రివలస, గుమ్మాళ్లపాడు గ్రామాల్లో ఆదివారం రాత్రి దుర్గాదేవి అంబలం పూజ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి భవానీభక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు చేశారు. భవానీ నామస్మరణతో మారుమోగాయి.

కె.కోటపాడు: చౌడువాడలో భవానీ అంబలం పూజా

భక్తిశ్రద్ధలతో అంబలం పూజ

కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. భవానీ మాలధారణ భక్తుడు కోమార పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అరటి బోదెలతో హంస వాహనం రూపంలో ఏర్పాటు చేసి దుర్గాదేవి, ఈశ్వర, వినాయక మండపాలు ఆకట్టుకున్నాయి. గురుస్వాములు కొత్తూరు బాపనయ్య, గేదెల రాజబాబు, అమరపల్లి రామారావు, చల్లపల్లి పద్మ, కేశవరపు లక్ష్మి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

టూరిజం కార్మికుల నిరసన



గిరిజన మ్యూజియం వద్ద నిరసన చేస్తున్న కార్మికులు

అరకులోయ రూరల్ /అనంతగిరి: ఏపీ టూరిజం శాఖలో పనిచేస్తున్న కార్మికులు సోమవారం నిరసన చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులు సమ్మె నోటీసు అందజేశారు. టూరిజం కార్మికులను పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు డీఏలు, హెచ్ఆర్‌ఏ పాలసీని అమలుచేయాలని, డైలివేజ్ కార్మికులను ఆప్కాస్‌లో కలపాలని, జిల్లాకు ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ అధికారులు స్పందించాలన్నారు. టూరిజం కార్మికుల సంక్షేమ శాఖ నాయకులు, సీఐటీయూ నాయకులు ఉమామహేశ్వరరావు, ఒనాది, ధర్మ, రాంబాబు, రాజు, గురువు, నరసింహ, సోమేష్, రాము, గాసి తదితరులు పాల్గొన్నారు.